# కొత్తరచయితలు

ఈ వారం బహుమతి పొందిన కథ



## తన స్వార్థమే తన శత్రువు

సాయంత్రం ఐదు గంటలు కావడంతో పిల్లలిద్దరికి నీళ్ళుపోసి ట్యూషన్‌కి పంపించాను. ఇంకాసేపట్లో ఆయన ఆఫీసు నుంచి రావచ్చు. ఆయన కెదురుగా పిల్లలు కనిపిస్తే చాలు వాళ్ళని విష పురుగుల్లా చూస్తారు. ఆడపిల్లలుగా పుట్టడమే వాళ్ళు చేసుకున్న పాపమేమో. ఉదయం ఆయన అన్న మాటలే చెవుల్లో జోరీగల్లా రొదపెడుతున్నాయి. "చూడు శాంతీ! నీకు సాయంత్రం వరకు టైమిస్తున్నా, నిర్ణయం నీకే వదిలేస్తున్నాను". "అంటే, మీరు మరో పెళ్ళి చేసుకుంటారా?" సూటిగా అడిగింది. "తప్పదు శాంతీ! ఇద్దరాడపిల్లలకు పెళ్ళి చేయాలంటే వాళ్ళు ఎదిగే సరికి చెరొక లక్షా కావాలి. కాబట్టి మరో పెళ్ళి చేసుకొంటే, ఒక్క కొడుకు పుడితే చాలు ఇద్దరి పెళ్ళిళ్ళు చేయవచ్చు. ఇంకొకడు పుడితే మనకే ప్లస్, అంటే మరొక రెండు లక్షలు మనకే వస్తాయి", అదో వ్యాపారంలా చెప్పాడు శాంతి భర్త కుమార్. "ఇంతకీ మీ ఉద్దేశ్యం ఏమిటి?" "ఎలాగూ మీ చెల్లి రేఖకు పెళ్ళి కాలేదుగా మీ నాన్న కట్నం ఇచ్చి ఎలాగూ పెళ్ళి చేయలేడు. బయట అమ్మాయి అయితే ఆమెకు నీకు పొత్తుకుదరదేమో. అంచేత మీ చెల్లిని చేసుకొంటానని మీ నాన్నకు లెటర్ వ్రాయి. ఏ విషయం సాయంత్రం వరకు ఆలోచించుకో. మీ నాన్న ఒప్పుకొనక పోయినా బయట సంబంధం చేసుకోవడం ఖాయం" అని చెప్పి ఆఫీసుకు వెళ్ళిపోయాడు కుమార్.

అగ్నిసాక్షిగా తాళికట్టిన భార్యనొదలి మరో స్త్రీ మెడలో తాళి కడతాడా, ఈయన ఏంచేసినా కోర్టుకు వెళ్ళలేదని, ఏం చేసినా పడివుంటుందని ఆయన ఉద్దేశ్యం .అంతకన్నా ఎక్కువగా ఆలోచించ లేకపోయింది శాంతి." ఏ విషయం ఆలోచించుకున్నావా?" స్కూటర్ వరండాలో పెట్టి లోపలి కొస్తూ అడిగాడు కుమార్." రేపే మా వాళ్ళకు లెటర్ వ్రాస్తాను" అని చెప్పి కాఫీ తేవడానికి వంట గదిలోకి వెళ్ళింది శాంతి.

ఒక ప్రక్కన కట్నం ఇచ్చి బయట సంబంధం చేయలేని పరిస్థితి మరొక ప్రక్క కూతురి కాపురం. ఏమీ చేయలేని పరిస్థితులు. ఈ సమస్య లన్నింటికి పరిష్కారం, శాంతి చెల్లి రేఖ, కుమార్ రెండో భార్య అయ్యింది.

ఎంత చెల్లెలైనా మాత్రం తన భర్తను, చెల్లి రేఖను భార్యభర్తలుగా చూడలేకపోయింది శాంతి. ఈ సమస్యకు పరిష్కారం మరునటి రోజు ఫ్యాన్‌కు వ్రేలాడు తూ కనిపించింది శాంతి. కాల గర్భంలో ఒక సంవత్సరం కలిసిపోయింది. రేఖ గర్భవతి కావడంతో కుమార్ సంతోషానికి హద్దుల్లేకుండా పోయింది. రేఖను హాస్పటల్‌లో జాయిన్ చేశాడు కుమార్.' ఏ నిముషంలో ఏ వార్త వినవలసివస్తుం దో?' కుమార్ మనస్సు వాచీతో పరుగెడుతోంది.

రూమ్‌లో నుంచి నర్స్ బయటకు రాగానే," సిస్టర్ ఆడపిల్లా? మగపిల్లాడా?" అదేదో శ్రీలంక సమస్యలాగా ఆతృతగా అడిగాడు కుమార్. "పండంటి ఆడపిల్లసార్" అని చెప్పి అక్కడ నుంచి తుర్రుమంది నర్స్. ఆ...ఆ...డ...పి...ల్లా ఎలక్షన్లో పోటీచేసి డిపాజిట్ కోల్పోయిన రాజకీయ నాయకుడిలా ప్రక్కనే ఉన్న బెంచీలో కూలబడ్డా డు కుమార్. కుమార్ పెళ్ళిళ్ళు చేయవలసిన ఆడపిల్లల సంఖ్య మూడుకు పెరిగింది.

చల్లా మధుసూధనరావు

వారం వారం కొత్త రచయిత శీర్షికలో ఓ ఉత్తమ కథకు రూ.116 బహుమతిగా అందజేస్తాం.

## ఫలించని ఆదా ప్రయత్నం

మేము ఉండేది పల్లెటూరు. మావూర్లో హైస్కూ ల్ లేనందున నేను మా పిన్ని గారింట్లో ఉండి చదు వుకున్నేవాణ్ణి.
మా పిన్ని ఆదా పరురాలు. ప్రతి వస్తువును ఆదా

## లోపం

'ఒరేయ్ సుబ్బి' ఎందుకురా వాళ్ళేదో అన్నారని బాధపడిపోతావ్ మన ఇంటా వంటా లేదురా గొడ్రాలితనం. నీ అన్నలందరకూ పిల్లలున్నారు, అక్కలిద్దరకూ పిల్లలున్నారు. అందుచేత లోపం మన వంశంలోనే లేదురా. నీలోనూ లేదు. లోపం అంతా ఆముదనవష్టపు దానిలోనే. అందుకే నా మాట విని దాన్ని ఏలాగోలా వదిలించుకుని మరో మంచి పిల్లను చేసుకోరాదు. నీకు పిల్లలు పుడ్తారు. నీకు నాకూ ఈ అవమానాలు తప్పుతాయి.చెవిలో జోరీగలా వీలుచిక్కినప్పుడల్లా సుబ్బారావుకు బోధించేస్తుంది ఆ మహాతల్లి.
"ఏనయ్యా సుబ్బారావు! ఎందుకీ అవమానాలు

## అనుమానం

రామారావు, రమాదేవిలది పెద్దలు కుదిర్చిన వివాహ మే అయినప్పటికీ వారు తమది జన్మజన్మల బంధమని ఒకరి కోసమే ఒకరు పుట్టామని తమలో తామే చెప్పుకుం టుంటారు. అందమైన భార్య దొరికినందుకు రామారా వు ఆనందించని రోజులేదు. పెళ్లయిన ఏడాది తిరిగే సరికే రమాదేవి ఓ పండంటి ఆడపిల్లను ప్రసవించి స్త్రీ జన్మను సార్థకం చేసుకుంది. చూడవచ్చిన ప్రతి ఆడపడుచూ పాప అంతా నీ పోలికే! నువ్వు చిన్నప్పుడు ఇలానే ఉండేదానివి అని భార్యతో అంటుంటే రామారావు కు ఓ డౌట్ వచ్చింది. ఇంతకీ పాపాయి తన పోలికా! రమ పోలికా? ఏదీ తేల్చుకోలేక పోతున్నాడు. పాపాయిని చూ స్తుంటే అతని మెహం ఉడికిపోతోంది. కారణం బండ ముక్కు, దొండ పెదాలు, మిలమిల్లాడే నలుపు, తనకుగా ని తన భార్యకుగానీ ఈ పోలిక లేనేలేవు. చివరకు రంగు కూడా. తను ఎరుపు, తన భార్య అంత ఎరుపు కాకపోయి నా చామన ఛాయ. మరి పుట్టిన బిడ్డ... ఒకవేళ రమ



చేయాలనుకుంటుంది. మా బాబాయిగారు బ్యాంకులో ఆఫీసర్ కావడంచేత మా ఇంటికి తెలుగు, ఇంగ్లీషు పేపర్లు (దినపత్రికలు) వచ్చేవి. పిన్ని ఆ పేపర్లు చదవడం అయ్యాక చక్కగా మడత పెట్టి దాచేది

మా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గరకు రావడంతో మేము శ్రద్ధగా చదవడం మొదలు పెట్టాము. చివరకు అనుకున్న దానికన్నా బాగానే వ్రాశాము. నెలరోజులు సెలవులు హాయిగా దొర్లిపోయాయి. కబుర్లు, సినిమాలు చాలా సరదాగా గడిపాము. ఒక రోజు మధ్యాహ్నం పిన్నికి ఎందుకో పేపర్ల సంగతి గుర్తుకు వచ్చి వెంటనే సత్యమూర్తిని పిల్చి వాటిని బజారులో అమ్మి రమ్మంది. ఆ పేపర్లు అన్నీ ఒక పెద్ద త్రాడుతో కట్టి ఇచ్చి మూర్తికి ఎన్నో జాగ్రత్తలు చెప్పింది. తూచేటప్పుడు గమనించు, రాళ్లు సరిగా వేస్తున్నాడో లేదో చూడు. అటు ఇటు చూడకు అని చెప్పి పంపింది.

మూర్తి వెళ్లాక పిన్ని బామ్మగారితో ఆ పేపర్లు అమ్మిన డబ్బులతో ఏం చేయాలో ఆలోచిస్తుంది.

ఇంతలో వాకిట్లో ఎవరో పిల్చినట్లనిపిస్తే పిన్ని లేచి వెళ్లింది. నేనూ బయటకు వచ్చాను. రిక్షా వాడు మూర్తిని భుజంపట్టుకుని చెయ్యివేసి నడిపించుకుని వస్తున్నాడు ఇంట్లోకి. మూర్తి ఒళ్లంతా గీరుకుపోయి దుమ్ము కొట్టుకుని ఉంది. చొక్కా చిరిగి పోయి ఉంది. పిన్ని కంగారుగా "ఒరేయ్! మూర్తి ఏంట్రా ఏమైంది?" అని అడిగింది. మూర్తి ఏడుస్తూ జరిగింది చెప్పాడు.

వాడు 4 గంటలకు సైకిల్ పై పేపర్లు పెట్టుకుని రోడ్డుపై వెళుతుంటే సెంటర్ దగ్గర పిల్లలు వాడ్ని క్రిందపడేసి, సైకిలు తోసేసి పేపర్లు అన్నీ తలా ఒకటి లాక్కుని తర్వాత వాడి మీదకే విసిరేసి వెళ్లిపోయారట. అసలు సంగతేమిటంటే మా పిన్ని ఆ పేపర్లు ఎంతో నీటుగా ఉంచడంవల్ల అవి ఆ రోజు ఈవినింగ్ పేపర్స్అనుకుని 10వ తరగతి ఫలితాలు ఉంటాయి అని తెల్సి మీదపడి లాక్కున్నారు.

రిక్షావాడు సంగతంతా చెప్పి సైకిల్ పార్ట్సు వరండాలో పడేసి వెళ్లిపోయాడు. పాపం పిన్ని తన ఆదా ప్రయత్నం ఫలించకపోగా మూర్తికి ఒళ్లంతా దెబ్బలు తగిలినందుకు బాధపడుతూనే ఆ విరిగిపోయిన సైకిల్ పార్ట్సు అమ్మించి ఆదా చేయాలనే ఆశతో వాటి వేపు నడిచింది.

**పి.విజయ్, దేవరపల్లి**

---

అవహేళనలు, ఇవన్నీ నీ పెళ్ళాం వలనే కదా, ఆ పిల్లకు విడాకు లిచ్చేయనయ్యా మంచి పిల్లను చేస్కో, మంచి కట్నం వస్తుంది. పిల్లలు పుడ్తారు!' శకునిలా సుబ్బారావు మనసు వీలు చిక్కినప్పుడల్లా విరిచేస్తోంది వదినగారు.

సుబ్బారావు ఒంటరిగా ఉన్న వేళల్లో అతని తోబుట్టువు వచ్చి, "మన కుటుంబంలో అందరకూ పిల్లలుండి ఒక్కడికే లేకపోవడం ఆ భగవంతునికి నీ మీద దయలేదురా

నా మాట విని నీ పెళ్ళానికి విడాకు లిచ్చేయిరా. ఆ తర్వాత మా అమ్మాయిని చేసుకుని హాయిగా పిల్లాపాపలతో నవ్వుతూ ఉందురు!' మాట్లతో సుబ్బారావు మనసు తూట్లు పొడిచేస్తుంది.

సుబ్బారావుకు గీతతో పెళ్ళై రెండేళ్ళు



అయింది. పిల్లలు లేరు. అదే ఆమె పాలిట శాపమైంది. సుబ్బారావు గీతను ప్రేమించి కానీ కట్నం లేకుండా పెళ్లిచేస్కోవడం వలనే ఇంట్లో అందరకూ విరోధి అయింది గీత. అందుకే ఆమెను వదిలించుకోవాలనే ఇలా తలారకంగా సుబ్బారావు గుండెను ముక్కలు చేస్తున్నారు. అత్త ఆడపడుచులూ, తోడికోడళ్ళు అందరూ గీతను "గొడ్రాలువు నీకేం తెలుసే, పిల్లల పెంపకం" అని హేళన చేస్తున్నారు. ఎంతైనా చెప్పుడు మాటలు ప్రభావం మహా గొప్పది కదా అందుకే సుబ్బారావుకూ ఓ ఆలోచనొచ్చింది. ఆమెను ఏలాగైనా వదిలించుకోవాలని.

అందుకే ఓ విశ్రాంతి వేళ గీతకు తన మెడలోని తాళే తన పాలిట ఉరిత్రాడుగా మారింది.

సుబ్బారావు రెండో పెళ్ళైంది. సంవత్సరం గడచింది. పిల్లలు లేరు. భార్యను తీస్కొని డాక్టర్ దగ్గరకెళ్ళి చెకప్ ఇద్దరూ చేయించుకున్నారు. ఆ పరీక్ష పూర్తయ్యాక చెప్పారు లోపం నీదేనయ్యా సుబ్బారావు అని.

**శరగడం వరసింగరావు**

---



తనకు తెలియకుండా మరొకరితో...? ఊహించలేకపోయాడు.

ఓ రోజు అటో ఇటో తేల్చుకుందామన్న నిర్ణయానికొచ్చాడు. ఎటొచ్చి ఎటు పోతుందోనని చివరిసారిగా సంతృప్తిగా సుఖించాలనుకున్నాడు భార్యతో. పాపను నానమ్మకిచ్చి రమను మొదటి ఆటకు అటునించి అటు లాడ్జ్‌కు తీసుకెళ్లాడు. అర్ధరాత్రి రెండు గంటల వరకూ ఎంతో హాయిగా గడిచింది రమాదేవికి. భర్త సవర్తనకు విసుబోయినా ఆ రోజు అతనిచ్చిన సుఖంతో స్వర్గంలో ఈదులాడింది.

ఉన్నట్టుండి గొంతు బిగుతుగా ఉండేసరికి ఏదో లోకంలో విహరిస్తున్న రమ ఉలిక్కిపడి కళ్లు తెరిచేసరికి ఊహించని ఘటన! రామారావ్ ఒక చేత్తో ఆమె గొంతు బిగించి మరో చేత్తో కత్తి పట్టుకుని ఉగ్రమూర్తిలా మండిపడుతున్నాడు. "ఇప్పుడు చెప్పవే! నాతో గాక ఇంకెవ్వరితో సంబంధం ఉంది నీకు. నీ బిడ్డకు తండ్రిని నేనా మరొకరా!

ఇంతకీ మీకా అనుమానం ఎందుకొచ్చిందండీ? ఆమె గొంతు పూడుకుపోయింది ఏడుపుతో.

"ఇంకా వేరే నిదర్శనం ఎందుకు? నీకు పుట్టిన బిడ్డే ఉందిగా! అది ఎవరి పోలిక? మనిద్దరి పోలికలు ఎందుకని లేవు?"

"అదేమిటండీ! పాప నా పోలికే నేను చిన్నప్పుడు అలాగే ఉండేదాన్ని. నేను చదువుకునేటప్పుడు కాలేజీలో నేను తప్ప మా ఫ్రెండ్స్ అందరూ అందమైన వాళ్ళే. నేను ఈ విషయమై ఎప్పుడూ బాధపడ్డం గమనించి మా ఫ్రెండ్స్ అందరూ నన్ను 'ప్లాస్టిక్ సర్జరీ' చేయించుకోమని సలహా ఇచ్చారు. మాకు డబ్బుకు ఏమి కొదవ లేదు గనుక నా బండ ముక్కును, దొండపెదాలను సర్జరీ చేయించుకున్నాను. పెళ్లికి ముందూ, తర్వాత కూడా నేను ఫెయిరండ్ లవ్లీ వాడ్డం మీకూ తెల్సుకదా! ఇంకా మీకు నమ్మకం లేకపోతే నా చిన్నప్పటి ఫోటోలు కూడా చూపిస్తాను చూడండి" అంటూ భోరున ఏడ్చింది రమాదేవి.

రామారావ్ గుడ్లప్పగించి చిత్తరువులా అలాగే నిలబడి పోయాడు.

**—బి.కృష్ణ ప్రసాద్**